RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 291 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

గురువారం 27 జూన్ 2024

## రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు
# కుప్పం నుండే శ్రీకారం.!
### -సీఎం నారా చంద్రబాబు నాయుడు.




ఆంధ్ర ప్రగతి కుప్పం జూన్ 26:
పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం... పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తాం అన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్ కు...ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉంబోతుంది అని సిఎం అన్నారు. అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్దపడాలి అని అన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పాను అన్నారు. అధికారుల కూడా ఫాస్ట్ గా రియాక్ట్ అవ్వాలి...ఎఫెక్టివ్ గా కార్యక్రమాలు ఉండాలి అని సిఎం సూచించారు. కుప్పం అతిథి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. సమీక్షంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయండి...రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలి. గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు...కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. "నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళు విసురుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్దం చేయండి. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం అని అన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రాణాలిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడం పై దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని.....నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలి అని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే
# పిన్నెల్లి అరెస్ట్.!



ఆంధ్ర ప్రగతి నరసరావుపేట జూన్ 26:
పల్నాడు జిల్లా మాచర్ల వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎట్టకేలకు అరెస్టయ్యారు. ఎన్నికల సమయంలో పాల్పడిన నేరాలకు సంబంధించి హైకోర్టు తాత్కాలిక ఉపశమనం నేపథ్యంలో పిన్నెల్లి ఇంతకాలం అరెస్టు కాలేదు.ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడంతో పోలీసులు వెంటనే ఆయన్ను నరసరావుపేటలో అదుపులోకి తీసుకుని పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించారు.

మే 13న పోలింగ్ రోజు మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రెచ్చిపోయారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేశారు. బయటకు వస్తున్న సమయంలో చెరుకూరి నాగశిరోమణి అనే మహిళ నిలదీయటంతో ఆమెను తీవ్రంగా హెచ్చరిస్తూ దుర్భాషలాడారు. దీనిపై రెంటచింతల పోలీసులు 506, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈవీఎం ధ్వంసం చేయడాన్ని అడ్డుకోబోయిన తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేశారు. దీనిపై ఎమ్మెల్యే, మరో 15 మందిపై సెక్షన్ 307, 147, 148, 120బీ, 324, రెడ్‌విత్ 149 ఐపీసీ కింద రెంటచింతల పీఎస్‌లో కేసు నమోదైంది. తనను చంపేయాలని పిన్నెల్లి వైకాపా శ్రేణుల్ని ఉసిగొల్పినట్టు శేషగిరిరావు ఫిర్యాదు చేశారు. ఈకేసులో రామకృష్ణారెడ్డిని ఏ-1గా చేర్చారు. దాడి చేసిన ఎమ్మెల్యే అనుచరులు చింతా సుబ్బారావు, మరికొందరిని కేసులో చేర్చారు.

జూన్ 4న ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏజెంట్ల నియామకానికి ఇబ్బంది లేకుండా ఆయనకు అరెస్ట్ నుంచి మినహాయింపు ఇచ్చింది. అయితే నంబూరి శేషగిరిరావు దీనిపై సుప్రింకోర్టులో పిటిషన్ వేశారు. పిన్నెల్లిని అరెస్టు చేయకపోవటంపై సుప్రింకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు వెంటనే తగిన ఆదేశాలు ఇవ్వాలని చెప్పింది. హైకోర్టులో పిన్నెల్లి బెయిల్ పిటిషన్ ఆ తర్వాత విచారణకు వచ్చినా తీర్పు రిజర్వ్ చేసి ఉంచారు. బుధవారం బెయిల్ పిటిషన్లు కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాలుగు పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేయడంతో పిన్నెల్లిని పోలీసులు అరెస్టు చేసి ఎస్పీ కార్యాలయానికి తరలించారు.

## అధికారం ఉంటేనే జగన్ రెడ్డి అసెంబ్లీలోకి వస్తారా.?

-జగన్ పాలనలో నష్టపోని వ్యక్తి అంటూ లేడు
అందుకే సొంత నియోజకవర్గంలో కూడా జగన్ రెడ్డిపై రాళ్లు విసిరారు.
-కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి సంచలన వ్యాఖ్యలు.

2లో



## జగన్ ప్రతిపక్ష నాయకుడు కాదు.. ఫ్లోర్ లీడర్ మాత్రమే.!
: -మంత్రి పయ్యావుల కేశవ్



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 26:
జగన్ ప్రతిపక్ష నేత కాదని వైఎస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ మాత్రమేనని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.
మొత్తం సభ్యుల్లో పదో వంతు ఉంటనే ప్రతిపక్ష నేత హెూదా వస్తుందన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ఒకలా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.
వైఎస్సార్?సీపీ అధినేత జగన్ ప్రతిపక్ష నేత కాదని ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి ఫ్లోర్ లీడర్ మాత్రమేనని ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం జగన్‌కు ప్రతిపక్ష హెూదా ఇచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. ఆ హెూదా రావడానికి ఆయనకు ఓ పదేళ్లు పడుతుందని వ్యాఖ్యానించారు. జగన్‌కు ఆప్తుడైన కేసీఆర్ కూడా గతంలో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని గుర్తుచేశారు. స్పీకర్?కు లేఖ రాసి జగన్ బెదిరించే ప్రయత్నం చేశారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ కేవలం మద్యం, ఇసుక ఖాతాల పుస్తకాలే కాకుండా శాసనసభ, పార్లమెంటరీ నిబంధనలు ఉండే కౌల్ అండ్ షక్దర్ పుస్తకం, అసెంబ్లీ రూల్ బుక్ చదవాలని సూచించారు. ప్రతిపక్ష హెూదా కోసం రాసిన లేఖ సలహాదారు సూచనల మేరకే రాశారా అని ఆయన ఎద్దేవా చేశారు.

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు ఎటు మళ్లించారు.?



స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో మిగిలింది రూ.7 కోట్లు మాత్రమే..!
- అయిదు నెలల జీతాలకు మాత్రమే సరిపోతాయి.
-2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే...
ఇప్పుడు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.?
-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలపై సమీక్షలో
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విస్మయం.

2లో

## సజ్జల మెడకు స్కాం ఉచ్చు..!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 26:
ఏపీలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఓ ఆట ఆడుకుంటుంది. వైసిపిపార్టీ నేతల లక్ష్యంగా.. కేసులు పెట్టడం, పార్టీ ఆఫీసులను ధ్వంసం చేయడం లాంటివి జరుగుతోంది ఇప్పటికే వైసిపిపార్టీ కార్యాలయాలకు నోటీసులు ఇచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం... అలాగే వైసిపి కీలక నేతలపై కేసులు కూడా పెడుతోంది. ఈ తరుణంలోనే ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసింది టిడిపి.వైసిపి ప్రధాన కార్యదర్శి అయిన సజ్జల రామకృష్ణ పై కేసులు పెట్టింది. సజ్జల రామకృష్ణారెడ్డి పై నెల్లూరు జిల్లాకు చెందిన మైన్స్ యాజమాని బద్రీనాథ్ ఏకంగా సిఐడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి తో పాటు ఆయన కొడుకు సజ్జల భార్గవ్ రెడ్డి పైన కూడా ఫిర్యాదు చేశారు. ఇదే కేసులో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అల్లుడు సందీప్ పేరును కూడా జతపరిచారు.
గత మూడు సంవత్సరాలుగా తమ పొలాలలో అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని ఎన్నిసార్లు చెప్పినా వీళ్లు వినడం లేదని... ఫిర్యాదు చేశారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని మైన్స్ యాజమాని బద్రీనాథ్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఏకంగా 500 కోట్ల నుంచి ఎనిమిది వందల కోట్ల వరకు కార్డ్స్ ను కొల్లగొట్టారని ఫిర్యాదులో తెలిపారు. ఈ తతంగం మొత్తం సజ్జల రామకృష్ణారెడ్డి కను సన్నల్లలోనే జరిగిందని తెలిపారు.
సైదాపురం మండలం జోగుపల్లి లో తనకు 240 ఎకరాల పొలం ఉందని అందులో కేవలం ఎనిమిది గనులకు మాత్రమే పర్మిషన్ ఉందని బద్రీనాథ్ తెలిపారు. అది కూడా వివాదాంలోనే ఉన్నట్లు తెలిపారు. కోర్టు దీనిపై స్టే ఇచ్చిందని అయినా కూడా సజ్జల రామకృష్ణారెడ్డి వినకుండా వీటిని తవ్వకాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా ప్రశ్నిస్తున్న తమపై కేసులు పెట్టేందుకు బెదిరిస్తున్నారని వాపోయారు బద్రీనాథ్. దీనిపై సిఐడి పోలీసులు వెంటనే స్పందించాలని కోరారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణ దినోత్సవంలో

# భారీ అవగాహన ర్యాలీ

### -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:
నంద్యాల పట్టణంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కె శ్రీనివాసులు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి శ్రీనివాస సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు మరియు గ్రామ /వార్డు సచివాలయ కార్యదర్శులు, ఎన్జీవోలు, మానసిక వైద్య నిపుణులు, రెడ్ క్రాస్ సొసైటీ వారు, జిల్లా పోలీసు సిబ్బంది మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు మొదలగు వారిచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని ముందుగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ జండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్ప్రభావాల గురించి ఫ్లకార్డ్స్ లు ప్రదర్శిస్తూ మరియు " డ్రగ్స్ వద్దు




ఆరోగ్యమే ముద్దు " అనే నినాదాలతో ముందుకు సాగడం జరిగింది. ఈ ర్యాలీ సంజీవ్ నగర్ గేట్ మీదుగా చందన బ్రదర్స్ బోర్డ్ ,శ్రీనిధి సెంటర్, శ్రీనివాస సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం శ్రీనివాస సెంటర్ లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి నినాదాలతో జిల్లా ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా అంతట ఈ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు మరియు స్కూల్లో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి డ్రగ్స్ వలన కలుగు దుష్ప్రభావాల గురించి అనారోగ్య సమస్యల గురించి వారికి తెలియజేయడం జరిగిందని, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఉండే విధంగా అన్ని రకాల నియంత్రణ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, కావున ప్రజలు మరియు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యవంతులుగా జీవించాలని, జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కొరకు పిడి యాక్ట్ లు పెట్టడం జరిగిందని, మాదకద్రవ్యాల నియంత్రణ కొరకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ కె. ప్రవీణ్ కుమార్, ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, సేబ్ అధికారులు, మానసిక వైద్య నిపుణులు,రెడ్ క్రాస్ సొసైటీ వారు,ఇన్స్పెక్టర్లు ఇస్మాయిల్ ,రాజారెడ్డి, నరసింహులు, చలపతి, దస్తగిరి బాబు, ఆర్ ఐ లు మంజునాథ్ శ్రీనివాసులు మరియు సబ్ డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బీసీ జనార్దన్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి అమరావతి,జూన్ 26:** రాష్ట్ర రోడ్లు భవనాలు,పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బిసి జనార్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర సచివాలయంలో వేద పండితుల వేద ఆశీర్వచనాల మధ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి బిసి జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ...2014-19లో ఆర్ అండ్ బి శాఖకు బడ్జెట్లో 14వేల 970 కోట్ల రూపాయలు కేటాయించగా రూ.12 వేల 64 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని అనగా 80శాతం ఖర్చు చేసినట్టు చెప్పారు.కాగా గత ప్రభుత్వం 2019-24లో ఆర్ అండ్ బి కి రూ.19వేల 428 కోట్లు బడ్జెట్ ల్లో కేటాయించి కేవలం రూ.9 వేల 15 కోట్లు అనగా 46శాతం మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.గత ప్రభుత్వంలో జరిగిన రూ. 2 వేల 261 కోట్లకు బిల్లులు చెల్లించ లేదని దానివల్ల పనులు చేసినా కాంట్రాక్టర్లు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పుడు టెండర్లు పిలిచినా కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాని పరిస్థితి నెలకొందని మంత్రి జనార్ధన రెడ్డి పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి డా.యువరాజ్,ఆర్ అండ్ బి ఇఎన్సిలు కె.నయీముల్లా, వేణుగోపాల్ రెడ్డి,సిఇలు శ్రీనివాసులు రెడ్డి,రామచంద్ర, వెంకటేశ్వరరావు,సుకన్య, బుచ్చిరాజు,ఇతర అవార్డులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో హై టెన్షన్..!

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూన్ 26:
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, టీడీపీ నేత భూమా అఖిల ప్రియ అత్యంత సన్నిహితురాలు హత్యకుగురయ్యారు. మంగళవారం సాయంత్రం టీడీపీ నేత ఏవీ భాస్కర్ రెడ్డి ఆయన సతీమణి శ్రీదేవి పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఈ ఘటనలో శ్రీదేవి చనిపోగా.. తీవ్ర గాయాలైన భాస్కర్ రెడ్డి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.
మంగళవారం సాయంత్రం భాస్కర్ రెడ్డి దంపతుల కళ్లల్లో కారంచల్లి దాడి చేశారు. ఈ ఘటనతో ఆళ్లగడ్డ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడిలో శ్రీదేవి అక్కడికక్కడే చనిపోయినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రి కి చేరుకున్నారు. అప్పటికే పోస్టుమార్టం కోసం శ్రీదేవి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శ్రీదేవి భౌతికకాయాన్ని పరిశీలించిన భూమా అఖిలప్రియ.. పోలీసులను అడిగి మరిన్ని వివరాలు తీసుకున్నారు.
దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని అఖిల ప్రియ పోలీసులను కోరారు. హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భూమా అఖిలప్రియకు మద్దతుగా భాస్కర్ రెడ్డి దంపతులు ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనకు రాజకీయ



కారణాలు ఉన్నాయా లేదా ఇతరత్రా కారణాలు ఏవైనా హత్యకు కారణమా అనే దాని గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనలో శ్రీదేవి చనిపోగా.. తీవ్ర గాయాలైన భాస్కర్ రెడ్డి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో ఆళ్లగడ్డలో ఆందోళన పరిస్థితి కొనసాగుతుంది.
తాజాగా, శ్రీదేవి హత్యలో కీలక మలుపు చోటుచేసుకుంది. ఏవీ సుబ్బారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆయన తోపాటు మొత్తం 15 మంది అనుమానితులపై కేసు నమోదు అయింది.
కాగా, భూమా ఫ్యామిలీ, ఏవీ సుబ్బారెడ్డి కుటుంబాల మధ్య విభేదాలు ఉన్న సంగతి తెలిసిందే. ఇరు వర్గాలు అనేక సార్లు దాడులు, ప్రతిదాడులు చేసుకున్నాయి. వీరి మధ్య అనేక సార్లు గొడవలు జరిగినా టీడీపీ అధిష్టానం మాత్రం సైలెంట్ గా ఉంది. ఏది ఏమైనా ఈ రెండు వర్గాల ఘర్షణలతో ఆళ్లగడ్డ మాత్రం అట్టుడుకుతుంది.
హత్యలు, హత్యాయత్నాలతో నంద్యాల రాజకీయం వేడెక్కింది. అనుచరులతో వరుస దాడులు



జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అఖిల ప్రియ రగిలిపోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు కారణమైన ఏవీ సుబ్బారెడ్డి విషయంలో తాడో పేడో తేల్చుకోవాలని అఖిల డిసైడ్ అయినట్లు సమాచారం. ఈ విషయంపై నేరుగా సీఎం చంద్రబాబు దగ్గరకే వెళ్లాలని అఖిలప్రియ నిర్ణయించుకున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. నంద్యాలలో జరుగుతున్న పరిస్థితులతో పాటు ఏవీ సుబ్బారెడ్డి తమ వర్గీయులపై చేయిస్తున్న దాడులను సీఎంకు వివరించాలని అఖిల భావిస్తున్నారు.
ఈ మేరకు ఇప్పటికే ఆమె చంద్రబాబు





**ఎఫ్ ఐ ఆర్లో ఉన్న 15 మంది పేర్లు:**

A1 వేణుగోపాల్ రెడ్డి
A2 శిరీష
A3 కేదార్నాథ్ రెడ్డి
A4 ఏవి సుబ్బారెడ్డి
A5 ఏవి రుక్మిణి దేవి
A6 ఏవి జశ్విత రెడ్డి
A7 చరిష్మా రెడ్డి
A8 జాహ్నవి రెడ్డి
A9 ఏవీ సూర్యనారాయణ రెడ్డి
A10 కొండారెడ్డి
A11 హుస్సేన్ రెడ్డి
A12 దూదేకుల రాకేష్ అలియాస్ రాఖి
A13 నరేష్
A14 దేవేంద్ర కుమార్
A15 శేఖర్ సింగ్

వీరిలో A1 వేణుగోపాల్ రెడ్డి, A2 శిరీష, A3 కేదార్నాథ్ రెడ్డి, A13 నరేష్, A14 దేవేంద్ర కుమార్, A15 శేఖర్ సింగ్ కేసులో ప్రధాన ముద్దాయిలుగా ఉన్నారు. ప్రస్తుతం, పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. జాగిలాలను రంగంలోకి దింపారు. కేసులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అపాయింట్మెంట్ కోరినట్లు తెలుస్తోంది. ఎన్నికలు ముగిసిన కొన్ని రోజులకు అఖిల బాడీ గార్డును కారుతో గుద్ది చంపే ప్రయత్నం జరిగింది. అయితే.. ఈ దాడి నుంచి అతను ప్రాణాలతో బయటపడ్డాడు. మంగళవారం సాయంత్రం అఖిలప్రియ అనుచరురాలు శ్రీదేవి హత్య జరిగింది. శ్రీదేవి భర్త ఎవి భాస్కర్ రెడ్డిపైనా కూడా దాడి జరిగింది. గత ఎన్నికల సమయంలో ఏవీ భాస్కర్ రెడ్డి దంపతులు అఖిల ప్రియ గెలుపుకోసం కీలకంగా పని చేశారు. ఈ నేపథ్యంలోనే వారిపై దాడి జరిగిందన్న చర్చ నంద్యాలలో జోరుగా సాగుతోంది. దీంతో అఖిల నెక్స్ట్ స్టెప్ ఏంటన్న అంశం ఉత్కంఠగా మారింది.

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు

# ఎటు మళ్లించారు.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 26:
2020-21 ఆర్థిక సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఖాతాలో రూ.2092.65 కోట్ల నిధులు ఉంటే ప్రస్తుతం కేవలం రూ.7 కోట్లు మాత్రమే మిగిల్చారా అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ విస్తుపోయారు. బుధవారంనాడు మంగళగిరిలోని నివాసంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమాలు, కార్పొరేషన్ కు ఉన్న నిధులు, రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ పాలన సమయంలో కార్పొరేషన్ నిధులు మళ్లింపు అంశంపై చర్చించారు. 2020-21లో రూ.728.35 కోట్లు మాత్రమే ఈ కార్పొరేషన్ వినియోగించింది. 2021-22లో రూ.508 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ.1066.36 కోట్లు ఖాతాలో ఉన్నాయి. అయితే 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటి కార్పొరేషన్ ఖాతాలో రూ.3 కోట్లు మాత్రమే ఉన్నాయని రికార్డుల్లో నమోదు అయింది. దీనిపై వివరణ ఇవ్వాలని, నిధులు ఎటు వెళ్ళాయి, ఏం చేశారో సవివరంగా పేర్కొనాలని ఉప ముఖ్యమంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. ఆ ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.70 కోట్లు నిధులు మంజూరు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు నిధులు అందించింది. రూ.46 కోట్లు ఖర్చు చేసింది. 2023-24లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులు, వాటిపై వచ్చిన వడ్డీతో రూ.239 కోట్లు నిధులు సమకూరాయి. ఖర్చు రూ.209 కోట్లు మేర చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికీ మిగిలినవి రూ.7.04 కోట్లు మాత్రమే. స్వచ్ఛాంధ్ర నిధులనూ వదల్లేదు

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు సక్రమంగా వినియోగమయితేనే ఈ సంస్థకు నిర్దేశించిన లక్ష్యాలు అందుకోగలమని ఉపముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సదుద్దేశంతో, ప్రజారోగ్యం కోసం స్వచ్ఛ భారత్ మిషన్ తీసుకువచ్చారని అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర ఏర్పాటైందని తెలిపారు. కేంద్రం ఇచ్చిన నిధులను నెలల తరబడి బ్యాంకు ఖాతాల్లో ఉంచడం, ఆ నిధుల ద్వారా వడ్డీ కూడా లభిస్తున్నా వినియోగించకుండా- ఆపైన ఇతర అవసరాలకు మళ్లించడం అనేది గత ప్రభుత్వ పాలకులు చేసిన ఓ దురదృష్టకర ప్రక్రియ అని పవన్ కళ్యాణ్ తెలిపారు. అందుకు 2022-23 ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయ్యేనాటికి కార్పొరేషన్ ఖాతాలో కేవలం రూ.3 కోట్లు మిగల్చడమే ఉదాహరణ అన్నారు. దీన్నిబట్టే వైసీపీ పాలకులు నిధుల మళ్లింపు ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లక్ష్యాలను గాలికొదిలేసి, వ్యవస్థలను నిర్వీర్యం చేసేశారని పవన్ కళ్యాణ్ చెప్పారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.2092 కోట్లు నిధి ఉంటే... ఇప్పుడు జీతాలకు సరిపడా నిధులు మాత్రమే ఖాతాలో ఉండే పరిస్థితి ఎందుకు వచ్చింది? అని అధికారులను ప్రశ్నించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లో నిధుల మళ్లింపుపై మరింత లోతుగా సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు ఎటు మళ్లించారో, ఎవరి ఆదేశాలతో ఆ పని చేశారో కూడా తెలియచేయాలని, గత అయిదేళ్లలో ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాలను సమగ్రంగా చర్చిద్దామని అధికారులకు ఉప ముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్.డి., ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అధికారం ఉంటేనే

# జగన్ రెడ్డి అసెంబ్లీలోకి వస్తారా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 26:
జగన్ రెడ్డి జనాలకు మొఖం చూపించుకోలేక కుయుక్తులకు తెరలేపాడని.. ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ స్పీకర్ కు లేఖ రాస్తున్నాడని... అసలు మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా, ఒకసారి ఎంపీ, ఒకసారి సీఎంగా పనిచేసిన జగన్ రెడ్డికి అసెంబ్లీ రూల్స్ పై కనీస అవగాహన లేదని కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిరెడ్డి ధ్వజమెత్తారు. సిగ్గులేకుండా ప్రతిపక్ష హోదాను అడుగుతున్నారంటూ మండిపడ్డారు. అధికారం ఉంటనే అసెంబ్లీలోకి అడుగుపెడతారా? సీఎం అయితేనే గాని జగన్ రెడ్డి అసెంబ్లీలోకి రారా? అసెంబ్లీకి వచ్చి నియోజకవర్గ సమస్యలపై గళమెత్తకుంటే నిన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఏమని సమాధానం చెబుతావ్ జగన్ రెడ్డి అని మాధవిరెడ్డి ప్రశ్నించారు. ఈమేరకు మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్రతిపక్ష హోదా కోసం స్పీకర్ కు లేఖ రాయడం చూస్తే ఆయనకు రాజ్యాంగంపై ఎటువంటి అవగాహన లేదని స్పష్టం అవుతోంది. మొత్తం సభ్యుల్లో 10% ప్రతిపక్షానికి ఉండాల్సిన అవసరంలేదని లేఖరాయడమే దీనికి ఉదాహరణ. రూల్ నెంబర్.56 క్లాజ్ నెంబర్ %౩% లో క్లియర్ గా రాశారు. మొత్తం సభ్యుల్లో 1/10 వంతు ఉంటేనే ప్రతిపక్ష హోదా వస్తుందని. ప్రజలకు మొఖం చూపించే ధైర్యం లేకే జగన్ రెడ్డి రకరకాల కుయుక్తులు పన్నుతున్నారు. పతిపక్ష హోదాకు 10% సభ్యులు ఉండాల్సిన అవసరం లేదనడం జగన్ రెడ్డి దిగజారుడు తనంకు నిదర్శనం. జగన్ రెడ్డి ప్రజల కోసం పనిచేయకుండా అధికారం ఉంటేనే పనిచేయస్తాననడం దారుణం. 1994 లో 26 సీట్లు గెలవడంతో జనారర్ధన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు. ప్రమాణ స్వీకారంలో ఆయన్ను ఆల్ఫబిటికల్ ఆర్డల్ లోనే పిలిచారు. కాని నేడు టీడీపీ మాజీ ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డిని గౌరవించి మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జగన్ చేత ప్రమాణం చేయించారు. ఆ ఇంగితం కూడా జగన్ రెడ్డి చూపించడంలేదు. 2014 నుండి 19 వరకు పార్లమెంట్ లో కాంగ్రెస్ కు తగినన్ని సీట్లు రాకపోవడంతో ప్రతిపక్ష హోదా ఇవ్వలేదు, ఇది భారత రాజ్యాంగం ప్రకారం ఉన్న రూల్. ఇన్ని రోజులు రాజారెడ్డి రాజ్యాంగం నడిపిన జగన్ రెడ్డికోసం భారత రాజ్యాంగం మార్చి కొత్త రాజ్యంగం రాస్తేనే అసెంబ్లీకి వస్తానని చెప్పడం సిగ్గుచేటు.స్పీకర్ ఎన్నిక రోజు కూడా వైసీపీ నేతలు ఒక్కరు కూడా అసెంబ్లీకి రాలేదు. దాచుకోవడం, దోచుకోవడానికి తప్ప ప్రజా సేవకోసం వచ్చిన పార్టీ వైసీపీ కాదని ప్రజలు గమనించారు. లేఖ రాసి సింపతి కొట్టేసి జనాల్లోకి వెళ్లడానికి జగన్ నాటకాలు ఆడుతున్నారు. నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను ఏనాడు జగన్ రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. ఆరు మంది శాసన సభ్యులను పీకేస్తే టీడీపీ ప్రతిపక్ష హోదాను కోల్పోతుందని పేర్ని నానితో అనిపించిన మాటలు రికార్డులో ఉంది అది మరచిపోయారా? ఆరోజు టీడీపీలోని ఎమ్మెల్యేలను లాక్కుని మా పార్టీకి ప్రతిపక్షం లేకుండా చేయాలని చూసిన మీరు ఈరోజు ప్రతిపక్ష హోదా కోసం పాకులాడుతూ.. ఏ మొఖం పెట్టుకుని మాట్లాడుతున్నారు? నాడు ప్రతిపక్షంలో ఉన్న మేము ప్రజల సమస్యలపై పోరాడం. నేడు సాకులతో జగన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకుండా కుయుక్తులు పన్నడం ప్రజలు గమనిస్తున్నారు. అధికారం ఉంటేనే జగన్ రెడ్డి అసెంబ్లీలోకి వస్తారా? ప్రజలు మీకు ఓట్లు వేసింది ఎందుకు ? మీ నియోజకవర్గ ప్రజల సమస్యలు మీకు పట్టవా? 11 సీట్లు ఇచ్చి బుద్ధి చెప్పినా మారరా? ఇకనైనా జగన్ అధికార భ్రాంతి నుండి బయటకు వచ్చి ప్రజల సమస్యలను పట్టించుకోవాలి. జగన్ పాలనలో నష్టపోని వ్యక్తి ఎవరూ లేరు అందుకే జగన్ రెడ్డిపై దాడులు చేస్తున్నారు. అందుకే కట్టుకున్న ప్యాలెస్ లకు కంచె పెట్టుకుంటున్నాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 27 జూన్ 2024

## గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష కు మరికొంత అదనపు సమయం ఇవ్వాలి.

**-డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జీ.రామన్న విజ్ఞప్తి.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26: డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధు శేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జీ.రామన్న మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జూలై 28 నుండి నిర్వహిస్తామని ప్రకటించారు. అయితే ఎన్నికలు జరిగిన దృష్ట్యా అభ్యర్థులు ప్రిపరేషన్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే సిలబస్ విస్తృతి ఎక్కువగా ఉన్నది. ఈ రెండు కారణాల దృష్ట్యా గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష జూలై 28 నుండి కాకుండా, మరో 2 నెలలు పాటు వాయిదా వేయవలసిందిగా కోరారు. ఈ సమావేశం లో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. శివ జిల్లా నాయకులు సాయి కృష్ణ, జబీబుల్లా, రాజు, సందీప్, మధు, సుదర్శన్, ప్రతాప్, స్టీఫెన్, భరత్ చంద్ర, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న బీసీ సంక్షేమ హాస్టళ్ల మెస్ బిల్లులు విడుదల చేయాలి.



**ఆంధ్ర ప్రగతి విజయవాడ జూన్26:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడు నెలల నుండి పెండింగులో ఉన్న బీసీ సంక్షేమ హాస్టళ్ల మెస్ బిల్లులు తక్షణమే విడుదల చేసి , విద్యార్థులకు హాస్టళ్లలో మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ ఏపీ నాన్ పొలిటికల్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నాడు విజయవాడ తాడిగడపలోని బీసీ వెల్ఫేర్ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు కి వినతిపత్రాన్ని నేతలు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ నాన్ పొలిటికల్ విద్యార్థి , యువజన జేఏసీ రాష్ట్ర నేతలు రామినేని రాజునాయుడు , ఓబులేసు , శేక్ రియాజ్ , జయరాజు , కత్తి ఓబులేసు , కన్నా వెంకట్ , ఫణీంద్రా రెడ్డి తదితరులు మాట్లాడుతూ...గత 7 నెలల నుండి మెస్ బిల్లులు విడుదల చేయక అటు విద్యార్థులు , ఇటు సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు తీవ్ర ఇబ్బందులు పడుతూ,అప్పులపాలయ్యారన్నారు. అదే విధంగా ప్రస్తుతం నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో మెనూను సక్రమంగా అందించలేని పరిస్థితి నెలకుందనీ , అందువలన ప్రస్తుత పెరిగిన నిత్యావసర ధరలకు అనుగునంగా మెస్ చార్జీలు పెంచి , గతంలో మాదిరిగానే విద్యార్థులకు నెలనెల కాస్మోటిక్ చార్జీలు అందజేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని , హాస్టళ్ల మరమ్మత్తులకు యుద్ధప్రాతిపధికన నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన బీసీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర రాజు మాట్లాడుతూ త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై సమీక్ష కూడా నిర్వహించామన్నారు.

## మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండండి.

**-మూడు రోజులపాటు సమీప గ్రామాలలో దండోరా వేయించండి.**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 26: మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో చిరుతపులి సంచారంతో ప్రజల ప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో చిరుత పులి సంచారం - జాగ్రత్తలపై జాయింట్ కలెక్టర్ టి. రాహు కుమార్ రెడ్డితో కలిసి అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, నంద్యాల డిఎఫ్ఓ శివ శంకర్ రెడ్డి లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా సరిహద్దులోని నల్లమల అటవీ పరిసరాల్లో ఉన్న గ్రామాల సమీపాల్లో చిరుత పులి సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న సందర్భంలో మహానంది, సిరివెళ్ల, రుద్రవరం మండలాల్లోని అన్ని గ్రామాలలో మూడు రోజులపాటు దండోరా వేయించి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరిని అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల కాలంలోనే చిరుతపులి దాడికి నలుగురు వ్యక్తులు గాయపడినట్లు వెల్లడైన నేపథ్యంలో అటవీ చెక్ పోస్ట్ ల వద్ద విధుల్లో ఉన్న ఉద్యోగులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ పులుల సంచారం పై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. పెచ్చర్ల సమీపంలో చిరుతపులిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలతో పాటు బోన్ కూడా ఏర్పాటు చేశామని అటవీ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు.

## మానవత్వాన్ని చాటుకున్న మారుతి కుమార్.



ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూన్ 26 :బనగానపల్లి పట్టణంలో శ్రీ కాత్యాయని మెడికల్-సర్జికల్ స్టోర్ యాజమాని, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ఆర్ మారుతి కుమార్ బనగానపల్లెలో నివాసము ఉంటు బనగానపల్లె పోలీసు స్టేషన్లో పనిచేసే శ్రీ మనోహర్ రావు తల్లి ఇంతక మునుపు యాక్సిడెంట్ నందు రెండు కాళ్లు పోగొట్టుకుని నడవలేని స్థితిలో ఉన్నందున బనగానపల్లె శ్రీ కాత్యాయని మెడికల్ - సర్జికల్ స్టోర్ కు చెందిన శ్రీ మారుతి కుమార్ గారు (వైస్ చైర్మన్ రెడ్ క్రాస్ సొసైటీ) మరియు శ్రీ నాగార్జున రెడ్డి కలిసి బనగానపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ గంట సుబ్బారావు అద్వర్యంలో వీల్ చైర్ ని అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలను విడుదల చేయాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 25: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలను మరియు విద్యా కానుక కిట్లను ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పంపిణీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు ఈరోజు స్థానిక నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి గారికి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు ఇంకా అందలేదు తద్వారా ప్రభుత్వ విద్య బలహీనపడే అవకాశం ఉంటుందని గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వం అతి త్వరగా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి దాదాపుగా రెండు వారాలు ముగుస్తున్న కూడా ఇంతవరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,విద్యా దీవెన కిట్లు యూనిఫామ్ లు ఇంకా అందకపోవడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పూర్తిస్థాయిలో అమలు చేయాలని మేనులో ఎటువంటి మెనూ సరైన క్రమంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లు కల్పించాలని కోరుతున్నాం మెగా డీఎస్సీని విడుదల చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 84 85 117 లను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వినయ్,మహేంద్ర, చరణ్ పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి శివ ప్రసాద్ మాకొద్దు

**-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ .**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26: నంద్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ శాఖ అధికారి శివ ప్రసాద్ మా కొదనీ మా సంక్షేమ అభివృద్ధికి, కృషి చేయలేదని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మీడియా ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్ పై వెంటనే చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని కోరారు. ఆ అధికారి ఇంతవరకు ఏ ఆశ్రమ పాఠశాలకు, హాస్టళ్లకు, కళాశాల వసతి గృహాలకు వెళ్లకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. హాస్టల్లో కనీస వసతి మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. పర్యవేక్షణ లేకపోవడం వల్ల అధికారి నిర్లక్ష్యానికి ఇప్పటికే కొన్ని స్కూళ్లు మూతపడ్డాయన అన్నారు. గిరిజన సంక్షేమ అభివృద్ధికి ప్రోత్సాహం చేయకుండా ధనార్జనే ధ్యేయంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ గిరిజన శాఖలో కీలకమైన పదవిలో ఉన్న

ఆఫీసర్ మా బంధువు అంటూ ప్రతి హాస్టల్ వార్డెన్ల దగ్గర నుండి ప్రతినెల కొంత మొత్తాన్ని చెల్లించాల్సిందే నని హుకుం జారీ చేశారు. ఇలాంటి వ్యక్తి గిరిజనులకు అవసరం లేదు. మాకు మేలు చేసిన వారిని కొత్త రెగ్యులర్ అధికారిని నియమించి మా అభివృద్ధి తోడ్పడాలని అన్నారు. ఇలాంటి అవినీతి అధికారిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు చెప్పిన మాటలకే పరిమితం అయ్యారు. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపకుండా వారి విద్యా బోధనను దూరం చేసి గిరిజనులకు శాపంగా మారారన్నారు. ఇలాంటి వ్యక్తిని వెంటనే తొలగించి నూతన రెగ్యులర్ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని నిర్మించాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు

# విద్యార్థులు, యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించండి.

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 26: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సముదాయంలో డ్రగ్స్ నియంత్రణ ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కే రఘువీర్ రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థి దశ నుండే యువతకు అవగాహన కల్పించాలన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దినోత్సవాన్ని ప్రతి ఏడాది జూన్ 26వ తేదీన జరుపుకుంటూ మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన ర్యాలీ చేపదుతున్నామన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం నుండి బయటపడేందుకు అందుబాటులో ఉన్న ట్రీట్మెంట్లు, సపోర్టు గురించి బాధితులకు తెలియజేయాలన్నారు. డ్రగ్స్ అత్యంత ప్రమాదకరమని, కుటుంబ వ్యవస్థను నాశనం చేసే డ్రగ్స్ నిరోధానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు మరియు స్కూల్లో కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ వలన కలుగు దుష్ప్రభావాల గురించి అనారోగ్య సమస్యల గురించి తెలియజేస్తున్నట్లు వివరించారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఉండే విధంగా అన్ని రకాల నియంత్రణ కార్యక్రమాలు చేయాలన్నారు., కావున ప్రజలు మరియు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి ఆరోగ్యవంతులుగా జీవించాలని, 100 రోజుల డ్రగ్స్ నియంత్రణ కార్యాచరణ అమలు చేసి నంద్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేసేందుకు కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. మున్సిపల్ ఆఫీస్ నుండి ప్రారంభమైన ర్యాలీ సంజీవ్ నగర్ గేట్ మీదుగా చందన బ్రదర్స్, శ్రీనిధి సెంటర్, శ్రీనివాస సెంటర్ వరకు కొనసాగిన ర్యాలీ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి నినాదాలతో జిల్లా ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# సమగ్ర శిక్ష కర్నూల్ కార్యాలయంలో ఫైల్స్ తనిఖీ.



ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 26: కర్నూల్ సమగ్ర శిక్ష కార్యాలయంలో ఐ.ఇ.ఆర్.పి ల బదిలీ విషయంలో తప్పులకు పాల్పడ్డారని, ఆల్- ఇన్ - వన్ కంప్యూటర్ 131 కొనుగోళ్ల విషయంలో అవకతవకలు జరిగాయని, అంతేకాకుండా లాప్టాప్ ఆఫీసులో లేకుండా చేశారని అంశంలో వాటిని పరిశీలించుటకు సమాచార హక్కు చట్టం 2005 క్రింద కార్యాలయంలోని రికార్డులను పరిశీలించుటకు దరఖాస్తు చేయడం జరిగిందని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు, కె. సతీష్ కుమార్ తెలిపారు. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఏపీసి లేఖ మేరకు నేడు కర్నూలు సమగ్ర శిక్ష కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించడం జరిగిందని సతీష్ కుమార్ తెలిపారు. ఐ.ఈ.ఆర్.పి బదిలీల విషయంలో అధికంగా రూల్స్ ప్రకారం కాకుండా ప్రజా ప్రతినిధుల సిఫార్సుల లేఖల ఆధారంగా మూడు పర్యాయాలు బదిలీ చేసి సాధారణ వ్యక్తులకు అన్యాయం చేసినట్లు స్పష్టమైనది. ఈ విషయంలో ఎస్పీడీ కి ఫిర్యాదు చేయగా, వారు విచారణకు ఆదేశించారు కానీ అప్పటి డీఈఓ రంగారెడ్డి ఎలాంటి విచారణ చేయకుండానే, ఫిర్యాదు చేసిన బహుజన టీచర్ ఫెడరేషన్ వారికి కానీ సమాచారం ఇవ్వకుండా ఒక తప్పుడు నివేదికను ఎస్పీడి కి సమర్పించి ఫైల్ ను క్లోజ్ చేసి క్రిమినల్ చర్యలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ విషయంలో విశ్రాంత డిఈఓ రంగారెడ్డి పై ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఆల్ - ఇన్ - వన్ 131 కంప్యూటర్ కొనుగోలు విషయంలో కూడా అవకతవకలు జరిగినట్లు గుర్తించడం జరిగింది. అందులో 21 కంప్యూటర్లు ఉన్నాయని అప్పటి ఏపిసి వేణుగోపాల్ ఒక తప్పుడు రిపోర్టు ఎస్పీడి కి మరియు లోకాయుక్తలో సమర్పించి మోసం చేశారని తెలియజేశారు. సదరు 21 కంప్యూటర్లు కార్యాలయంలో ఎక్కడా కూడా లేవు. ఒక కంప్యూటర్ విలువ 60,000/. మిగిలిన 21 కంప్యూటర్లు ఆఫీసులో లేవని సంబంధిత క్లర్కులు తెలియజేశారు. ఈ విషయంలో మోసాలకు పాల్పడిన అప్పటి ఏపిసి వేణుగోపాల్ పై ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. అంతేకాకుండా గతంలో పనిచేసిన తిలక్ విద్యాసాగర్ మూడు లాప్టాప్ లు ప్రపోజల్ పెట్టగా, వాటిని అకారణంగా రద్దు చేసి వాటి స్థానంలో లక్ష యాభైవేలకు సంబంధించి ఒక లాప్టాప్ ను కొని దానిని ఎవరికిచ్చారు? ఎక్కడ ఉంది? అనే అంశంలో స్పష్టత లేదని దీనివల్ల ప్రజాధనం వృధా అయిందని స్పష్టమైందని సతీష్ కుమార్ తెలిపారు. ఈ విషయంలో కూడా వేణుగోపాల్ పై ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయండి.

**-నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి. -వ్యవసాయ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 26:
ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారని రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసేందుకు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో ఖరీఫ్ సీజన్ విత్తుకు సంబంధించి జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, మైక్రో ఇరిగేషన్, మత్స్యశాఖ, పశుసంవర్ధక శాఖ, ఇరిగేషన్ తదితర శాఖలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర నివేదికలను వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అడపాదడపా వర్షాలు కురిసి జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 76.7 శాతం అధిక వర్షపాతం నమోదైన నేపథ్యంలో ఖరీఫ్ ప్రణాళిక సిద్ధం చేసుకుని రైతులకు అవసరమైన విత్తనాలు రాయితీపై సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జూలై, ఆగస్టు మాసాల్లో సాగు చేసే రైతులకు నాణ్యమైన విత్తనాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల కొరత ఏర్పడకుండా ఇప్పటినుండే ప్రణాళిక వేసుకోవాలన్నారు. లక్ష్యం మేరకు విత్తన శుద్ధి, భూసార పరీక్షలు నిర్వహించి రైతు ఏ పంటలు వేసుకుంటే అధిక దిగుబడి సాధిస్తారో ఆయా పంటలను వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు జరిపి నకిలీ, బ్లాక్ మార్కెటింగ్ విధానాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని మండల అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాకు సంబంధించి సీడ్ కార్పొరేషన్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఉద్యాన శాఖ, డ్రిప్ ఇరిగేషన్లకు సంబంధించి మండలాల వారీగా పంటల విస్తీర్ణం, చేపట్టి అభివృద్ధి చేయాల్సిన లక్ష్యం సంబంధిత వివరాల నివేదికలను వారం రోజుల్లో ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీశైలం డ్యాం, ఇతర రిజర్వాయర్లలో ఉన్న నీటి లభ్యతే వివరాలను ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదికలను అందజేయాలని ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరమణను కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్లు, నీటి ట్యాంకులలో చేప పిల్లల ఉత్పత్తిపై ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు ఇవ్వాలని మత్స్యశాఖ ఏడిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని పశుసంపదకు నిర్దేశిత సమయానికి వ్యాక్సినేషన్ ఇవ్వడంతో పాటు బీమా వర్తింపుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఇచ్చే పంట రుణాలు పేపర్ల మీదనే కాకుండా నిజమైన కర్షకులకు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ను ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న 27 వేల మంది కౌలు రైతులకు కూడా పంట రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అందుకు సంబంధించి వీఆర్వోలు, తాసిల్దారులకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.




ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి రావుల కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో గత సంవత్సరం సాధించిన లక్ష్యాలు ప్రస్తుత సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను పోలుస్తూ సమగ్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎరువుల కు సంబంధించి ఎన్ని రాక్స్ వచ్చాయి మార్క్ఫెడ్, ప్రైవేట్ హోల్సేల్ డీలర్ల దగ్గర ఏ మేరకు స్టాకు వివరాలు ఉన్నాయో సంబంధిత నివేదిక అందజేయాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. భూసార పరీక్షలు, విత్తన శుద్ధి శాంపిల్స్ బయోలాజికల్ ల్యాబ్ కు పంపిన వివరాలను ఇవ్వాలన్నారు. పొలంబడి కార్యక్రమాలు తూతూ మంత్రంగా నిర్వహించకుండా ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు తెలిపి అధిక దిగుబడి సాధించే పంటను వేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ, గోస్పాడు మండలాలలో నకిలీ విత్తనాల విక్రయం ఎక్కువగా జరుగుతోందని సంబంధిత డీలర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వడంతో పాటు లైసెన్సులు కూడా రద్దు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు మల్లికార్జున రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎం దాస్, అన్ని మండలాల తాసిల్దారులు, వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## నీటి వసతి కల్పించిన ఎంపీపీ

### హర్షం వ్యక్తం చేసిన ప్రజలు.



ఆంధ్రప్రగతి శిరివెళ్ల జూన్ 26: మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలో అన్వర్ హోటల్ పక్క సందు కాలనీలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం శాశ్వత నీటి వసతి కల్పించారు ఎన్నికలకు ముందు నీటి సరఫరా పైపులైన్ మొదలుపెట్టగా నాడు ఎలక్షన్ కోడ్ అమలులోకి రావడంతో పనులకు విరామం ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పనులు చేపట్టి పైపులైన్ పూర్తిచేసి పబ్లిక్ ట్యాబ్లు ఏర్పాటు చేసి కాలనీ ప్రజలకు నీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని ఎంపీపీ తెలియజేశారు. నీటి ఎద్దడి సమస్యతో కష్టపడుతున్న కాలనీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు వారికి నీటి సమస్యను పరిష్కరించి శాశ్వత పరిష్కారం అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎంపీపీ కి అధికారులకు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిరుత పులిని పట్టుకోవాలని

## పచ్చర్లవాసులు రాస్తారోకో .!

ఆంధ్ర ప్రగతి పచ్చర్ల, జూన్ 26 :
చిరుత పులి దాడిలో మహిళ మృతి చెందిన సంఘటన తెలిసిందే. బుధవారం మహానంది సిరివెళ్ల మండలాల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతంలో ఉన్న పచ్చర్ల గ్రామం యందు నివసించే గ్రామస్తులు, నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారిపై రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. అడవిలోకి వెళ్లనిదే తమకు జీవనాధారం లేదని, వెంటనే మానవుల రక్తం మరిగిన చిరుతను బంధించాలని కోరుతున్నారు. ఈ చిరుత పులి దాడులతో అక్కడ నివసించే ప్రజలు తమ ఇళ్లను ఖాళీ చేసి వెళ్ళిపోతున్నారని వాపోతున్నారు. అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పందించి, చిరుత పులిని బంధించి సుదూర అడవి ప్రాంతంలోకి వదిలిపెట్టాలని కోరుతున్నారు.




---

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించండి.

**-గుణాత్మకమైన విద్యను విద్యార్థులకు బోధించండి.**
**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 26:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు అధ్యక్షత వహించి జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడంతోపాటు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక వసతులతో కూడిన ఫర్నిచర్ తో పాటు ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేస్తుందన్నారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పటి నుంచి పాఠశాల వసతులపై చేసిన కృషిని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో అదనపు గదులు, వసతులను మెరుగుపరచడం తదితర అంశాలపై డిఇఓ ప్రతిపాదించిన అంశాలను పరిగణలోనికి తీసుకొని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పాఠశాలల అవసరాలు, సమస్యలు తన దృష్టికి తెస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధికి తోడ్పడతానని మంత్రి వివరించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా విద్యాభ్యాసాన్ని అందించాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులతో కూడిన సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాల సరఫరలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యా బోధనకు అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఇతర పరికరాలను స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ ద్వారా విద్యార్థులందరికీ పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల హెడ్మాస్టర్లను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాల, కేజీబీవీ జనరల్, కేజీబీవీ మైనారిటీ, చిన్మయ పాఠశాలల విద్యార్థులకు మంత్రి, కలెక్టర్ స్టూడెంట్స్ కిట్స్ లను పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మల్లికార్జున రెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్, డీఈవో సుధాకర్ రెడ్డి, ఏఎంఓ లలిత కుమారి, నంద్యాల ఎంఈఓ బ్రహ్మం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

## సర్వే నెంబరు693/ లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడి

# సాగు చేసుకుంటున్న వడ్డే సుబ్బరాయుడు కే ఇవ్వాలి.

**భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నంద్యాల జిల్లా సమితి**




ఆంధ్ర ప్రగతి రుద్రవరం జూన్ 26:
ఆళ్లగడ్డ తాలూకా రుద్రవరం మండలం ఎల్లా వత్తుల గ్రామ రెవెన్యూ సర్వే నెంబరు 693లో వడ్డే సుబ్బరాయుడు కుటుంబీకులు గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా అడ్డగోలుగా అవినీతి అధికారులను అడ్డుపెట్టుకొని పై సర్వే నెంబర్ భూమిని దౌర్జనంగా జంగం సుదర్శన్ తన పేరుతో పట్టా పాస్ పుస్తకాలు తయారు చేసుకుని పొలం సాగులో ఉన్న వడ్డే సుబ్బరాయుడు కుటుంబాన్ని ఎస్సీ పేరుతో భయం భ్రాంతులకు గురి చేస్తున్నాడని జిల్లా అధికారులు అతనిపై చర్యలు చేపట్టి తన పొలాన్ని ఆన్లైన్ అడంగల్ హక్కు కల్పించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కి డిమాండ్స్ కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడుకే భాస్కర్.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న.దళిత హక్కుల పోరాట సమితిజిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్. సిపిఐ జిల్లా సమితి సభ్యుడు హరినాథ్. బాధితులు వడ్డే సుబ్బరాయుడు కుటుంబీకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ. ఆళ్లగడ్డ తాలూకాలో రైతులు సాగు చేసుకుంటున్నా పొలాలలో అక్రమంగా దౌర్జన్యాలు చేస్తూ అసలైన వారసులని భయభ్రాంతులకు గురిచేస్తున్న రెవెన్యూ అధికారులు. పోలీస్ యంత్రాంగం.ఏమాత్రం పట్టించుకోవడం విచారకరమని అన్నారు.ఆళ్లగడ్డ తాలూకా రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో నాయి బ్రాహ్మణ పొలాలను సాగు చేయకుండా వైయస్సార్ పి పార్టీ నాయకులు కూడా గతంలో ఇలాగే సాగు చేసుకున్నా పొలాలను సాగు చేయనీయకుండా అడ్డుకోవడం జరిగిందని సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తే సిపిఐ నాయకులు పెట్టిన కేసు గత అధికార పార్టీ నాయకులపై ఏమాత్రం చేపట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి న్యాయపరంగా వడ్డే సుబ్బరాయుడు సాగు చేసుకుంటే భూమిని రెవెన్యూ అధికారులు పరిశీలించి ఆక్రమించిన జంగం సుదర్శన్ అక్రమంగా ఆన్లైన్ చేసుకున్న దాన్ని తొలగించి వడ్డే సుబ్బరాయుడుని కి న్యాయం చేయాలని లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించవలసిందిగా పై నాయకులు హెచ్చరించారు.